ISSN 2583-9020

An Electronic Veda Journal

# वेद वाणी

(vEda vaaNee)

Volume 1, Issue 4, January 2024



Printed and Published by

**Veda Samskruti Samiti**

Malkajgiri

Hyderabad TS

# గ్రంథ అగ్నిమన్త్రమంజరీ సమీక్ష




వేద గ్రంథాలను అనుసరించి, ప్రతి మౌళిక శక్తికి ఒక అధిష్టాన దేవత ఉంటుంది. తేజస్సు, నిప్పు మరియు వేడి యొక్క అధిష్టాన దేవత 'అగ్ని'. అగ్ని, అష్టదిక్పాలకులలో ఒకరు. అగ్నిని ఎఱ్ఱటి శరీరంతో సనాతనుడుగా, శాశ్వతమైన జీవిగా సూచిస్తారు. అగ్ని దేవునకు ఏడు చేతులు, నాలుగు కొమ్ములు, ఏడు నాల్కలు, రెండు ముఖాలు, మూడు పాదాలు ఉంటాయి. అగ్ని ప్రసన్నవదనుడు. మేష వాహనుడు. కుడివైపు నాలుగు చేతుల్లో - శక్తి, అన్నం, సృక్, సృవం; ఎడమవైపు మూడు చేతుల్లో - తోమరం, వ్యజనం, ఘృతపాత్ర, ధరించి ఉంటాడు. అగ్ని అల్లిన జుట్టు కలిగి ఎఱ్ఱటి వస్త్రాలు మరియు యజ్ఞోపవీతము ధరించి ఉంటాడు. ఇది యజ్ఞ దేవుడైన అగ్నిరూపం.

చతుర్వేదములలో అగ్ని ప్రధానమైన దేవత. కృష్ణ యజుర్వేద తైత్తిరీయ సంహితలో ఉన్న నలభై (40) అధ్యాయాలలో, ముప్పైఒక్క (31) అధ్యాయాలలో అగ్నిదేవత వైశిష్ట్యత పేర్కొనబడింది. ఈ 31 అధ్యాయాల్లో అగ్ని సత్యభాషణం మొదలగు సామాన్య ధర్మాలను చక్కగా పరిపాలిస్తూ, సత్యవ్రతాన్ని నిర్వహించేవారికి అండదండలనిస్తాడు. అగ్నికి లోకంలోని ప్రతివిషయం తెలుసు. విజ్ఞానస్వరూపుడైన ఇతడు తనను ఆరాధించేవాళ్ళకు జ్ఞానాభివృద్ధిని కలుగజేస్తాడు.

అగ్ని మంత్రములతో కూడిన 'అగ్నిమన్త్ర మంజరీ' అనే గ్రంథం డా. రాఘవ బొడ్డుపల్లి సంకలనం చేసి, ప్రచురించినారు. తైత్తిరీయ యజుర్వేదంలో వెల్లడిచేయబడిన కొన్ని (251) అగ్ని వైశిష్ట్య, విశేషణములతో కూడిన మంత్రములు, వాటికి తెలుగు తాత్పర్యము ఈ గ్రంథమునందు పొందుపరచబడినవి.